
# వేషం కోసం

ఎమ్. నాగేంద్ర ప్రసాద్



సుబ్బారాయుడికి సినిమా ఇంటర్వ్యూ రోజు, నాకు హైదరాబాద్‌లో పనిబడిన రోజు ఒకటి కావడమే దీనికంతా కారణం. సుబ్బారాయుడు పుట్టిందీ చదివిందీ హైదరాబాదే. కాకపోతే ఉద్యోగరీత్యా ఒకే వూళ్ళో వుంటున్నాం.

ఆ రోజు ఎండలో చెమటలు కక్కుతూ నా దగ్గరకు వచ్చి సినిమా ఛాన్సు తగిలిందని చెప్పాడు. అతనిచ్చిన కవరు లోంచి ముడత విప్పాను. గోవిందా ప్రొడక్షన్స్ వాళ్ళు 'కథకాదు' అనే సినిమా తీస్తున్నారు. నటీనటుల సెలక్షన్ ఫలానా తేదీన చేస్తున్నాం, హైదరాబాద్ రమ్మని రాశారు. శుభం! బయల్దేరమన్నాను.

మా సుబ్బారాయుడు అదివరకు ప్రకటనలు చూసి చాలా కంపెనీలకు తన ఫోటోలు అవీ పంపించాడు. అయితే అక్కడకు వెళ్ళాక పదివేలడిగారు తిరిగొచ్చేశాడు. ఇటీవలనే మరో వుత్తరం కూడా చూపించాడు. మద్రాసులో శేర్ దగాలాల్ మోసంచంద్ అనే నిర్మాత 'తిరిగి రాడక' అనే గొప్ప సస్పెన్సు సినిమా తీస్తున్నాం అని ఇంటర్వ్యూకు పిలుస్తూ, ఉత్తరం అందిన పది రోజుల లోపల లాడ్జింగ్ వగైరా ఏర్పాట్ల నిమిత్తం యాభై రూపాయలు పంపించమన్నారు వారి నమ్మకానికై మనియార్డరు చేసిన రసీదు కూడా పంపమన్నారు మనియార్డరు ఫారం కూడా వారే పంపారు. ఆ ఫారాలు మా వూళ్ళో దొరకడం లేదని వాళ్ళకెలా తెలిసిందో మరి! ఆ డబ్బులుంటే సిగరెట్టు కొట్టువాడి బాకీ తీరమని చెప్పినా వినకుండా మనియార్డరు పంపించాడు. వాళ్ళు చెప్పిన తేదీకి ఇక్కడ్నుంచే పోజులేసుకుంటూ వెళ్ళి అడ్రసు ప్రకారం ఎంత వెదికినా ఆ సినిమా కంపెనీ బోర్డు కనిపించలేదని దుమ్ముకొట్టుకుని తిరిగొచ్చాడు.

ఈ సారి అదే రోజు నాకూ హైదరాబాదులో పనుంది కాబట్టి సుబ్బారాయుడూ, నేనూ కలిసే బస్సెక్కాం. బస్సులో ఎన్నెన్నో నాకు తెలీని సినిమా కబుర్లు చెప్పాడు. ఫలానా హీరో ఫలానా డైరెక్టర్‌కు యాభై వేలిచ్చాడని, ఫలానా విలన్‌కు ఫలానా విధంగా మోసం వచ్చిందనీ, ఇలాంటి వెన్నో చెబుతుండగా బస్సు మమ్మల్ని హైదరాబాదు చేర్చింది.

ఇప్పటికి అరడజను సార్లు వెళ్ళినా హైదరాబాదు మెయిన్ రోడ్లయినా నాకు సరిగా తెలియవనే ఒప్పుకోవాలి. అంచేత సుబ్బారాయుడితో రావడం వల్ల నా పనులు తొందరగా పూర్తి చేసుకోవచ్చని భావించాను. కాని ఇంటర్వ్యూ జరిగే చోటుకు తనతోబాటు నేను కూడా వస్తే ఆ తర్వాత నాతోబాటు తను కూడా వస్తానని షరతు పెట్టాడు తప్పనిసరై అతని షరతుకు అంగీకరించాను

తేలికగానే సినిమా కంపెనీ అడ్రసు పట్టేశాడు. అక్కడ కూర్చున్న నిర్మాత కమ్ డైరెక్టర్ గారికి నమస్కారాలు చేసి కుర్చీల్లో కూర్చున్నాం. అప్పటికే కొంత మంది కూర్చుని వున్నారు సుబ్బారాయుడు తనకొచ్చిన ఇంటర్వ్యూ కాగితం చూపించగా, అది తీసుకుని కూర్చోమన్నాడాయన. నేను సుబ్బారాయుడి ఫ్రెండ్‌గా పరిచయం చేసుకున్నాను. ఒక క్షణం నా ముఖం కేసి చూశాడాయన.

"సినిమాకు పనికొచ్చేటట్లు వుంటే సినిమాలో చేరడానికి మీ కిష్టమేనా"

వినోదానికి, విజ్ఞానానికి, ఆరోగ్యానికి **
అందరికీ అవసరమైనవి, ఆకర్షించేవి
## అంబడిపూడి పుస్తకాలు
సెక్సు, సైన్సు, రాజకీయాలు, ఎత్తుగడలు, సలహాలు ప్రతి మనిషికి కుటుంబానికి, అవసరమైన అన్ని రహస్యాలు మీదగ్గరఉంటేనే పరిచయాలు ఆకర్షణ పెరిగి మీచుట్టూ పదిమందిచేరుతారు అంబడిపూడి పుస్తకాల ప్రత్యేకత అది.
అందరికీ అన్ని పుస్తకాలు అన్నిచోట్ల దొరక్కపోవచ్చు అందుకే యీస్కీము. 30రు/మనియార్డరుద్వారాపంపిసభ్యుడుగాచేరాలి సభ్యులకు 10సార్లు పుస్తకాలు 10రు॥చొ॥న VP చేయబడుతుంది ఈవిధముగా 120రు॥ విలువగల పుస్తకాలుపొందుతారు మీదగ్గరలేనివి, మీరుకోరిన అంబడిపూడి పుస్తకాలు ఉచితంగా 120రు॥ విలువగల పుస్తకాలు పోస్టుఖర్చులు మేమే భరించి పంపుతాము.
జలజ ప్రచురణలు, విజయవాడ-3.

# వేషంకోసం

"ఇష్టం లేదన్నాను

'అదేమిటండీ! ఎంతోమంది సినిమా ఛాన్సు దొరికితే చాలని ఎగబడుతుంటే, మీరు వద్దంటారేమిటి?' విస్తుపోయి అన్నాడాయన

"సినిమాఫీల్డు మంచిది కాదని విన్నాను. అది కాకపోయినా, నాకు సినిమా పిచ్చి లేదండి! మా ఫ్రెండు తనతో బాటు రమ్మంటే వచ్చానంతే!" అన్నాను

"చెడు అంతా సినిమా పరిశ్రమలోనే వుందంటే నేను ఒప్పుకోను! మనిషిలో బలహీనతలంటూ వుంటే ఆ మనిషి ఎక్కడవుంటే అక్కడే చెడు! బ్రాందీ కొట్లలో పనిజేసే వాళ్ళంతా తాగుతున్నారా?!..." అంటూ ఒక ఉపన్యాసం చెప్పాడాయన.

నేను మాటాడలేదు

"సరేలెండి, ఈ పరిశ్రమ మీద మీ అభిప్రాయాలేమిటో తెలుసుకుంటాను. వీటికి సమాధానాలు రాయండి!" అంటూ ఇద్దరికీ చెరొక పేపరూ అందించాడాయన.

మా సుబ్బారాయుడి సమాధానాల కన్నా నా సమాధానాలే బాగా నచ్చినాయి ఆయనకు. అందులో నాటకం, సినిమా, కళ మొదలయిన అంశాలపై రకరకమైన ప్రశ్నలున్నాయి

"మీరు నాటకాలేశారా?"

'వేశా'నని తెలిపాను.

"ఎన్ని?"

'డజను!"

"స్క్రీన్ టెస్ట్ వాయిస్ టెస్ట్ చేస్తాను. సూట్ కాకపోతే ఫరవాలేదు సూట్ అయితే తిరిగి ఆలోచించుకుని మీ అభిప్రాయం చెబుదురు గాని!"


నేను మొగమాటంలోపడి తలధూర్చాను.

"ఏ వేషం వేయాలని వుంది?" అనడిగారు మా సుబ్బారాయుణ్ణి ఆ మాట అడగంగానే మా సుబ్బారాయుడు మొగమాటంలోపడి, ఇరుక్కుపోయి, నాలుక తెగ పీకేసుకుంటున్నాడు ఎలాగో తేరుకుని "మీ యిష్టమండి!" అన్నాడు.

"అలా కాదు! మీరు ఏలాంటి వేషం యిచ్చినా చేస్తారు. అయినా మీ కెలాంటి వేషమంటే యిష్టం?"

దంత వైద్యులు చెబుతున్నారు:
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి, నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని, చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.

**ఫోర్ హెన్స్ టూత్ బ్రష్ వాడండి.
ప్రత్యేకంగా రూపొందించబడిన ఫోర్ హెన్స్ డబుల్-యాక్షన్ టూత్ బ్రష్ మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేస్తుంది.**




పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికి ఫోర్ హెన్స్ పద్ధతి నేర్చుకోండి. "పళ్లు, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా కావాలంటే ఈ చిరునామాకు వ్రాయండి ఫోర్ హెన్స్ డెంటల్ అడ్వైజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం. B42-185 పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020. ఏ భాషలో కావాలో వ్రాయండి.

**ఫోర్ హెన్స్**
డబుల్-యాక్షన్ టూత్ బ్రష్
—దంతవైద్యునిచే సృష్టింపబడిన
ఫోర్ హెన్స్ టూత్ పేస్టుకు సరియైన జోడీ.

195F-152 TEL

"అదేం లేదనుకోండి. ఏదైనా చేస్తాను అవకాశముంటే... ఏదైనా సపోరింగ్ హీరో వంటిది... అయినా సెలక్టు చేసే వారు మీరు కదా! నే నెలా చెప్పనండి?" అన్నాడు. మనలో మాట. మావాడి మనస్సు విలన్ పోర్షన్‌మీద వుంది. విలన్‌గాని, హీరో గాని అడగటం బాగుండి చావదు! అందుకు వూరకున్నాడు. నిజానికి మా స్నేహితుడికి రేప్‌సీన్లంటే మహా యిష్టం. అప్పుడప్పుడు ఏవి మనిషి ఇంట్లో ప్రవేశించాక తలుపులు దగ్గరకు చేర్చే అలవాటుంది. రేప్‌సీన్ల అనుభవాన్ని వాళ్ళు లెక్కవేసుకుంటే, మా వాడే విలన్‌గా సెలక్టు అవుతాడు.

ఆ తర్వాత నన్నూ, ఇంకా మిగిలిన వాళ్ళను కూడా అడిగారు. "అయిదు నిమిషాలు నిలబడే పోర్షన్ యేదైనా సరే" అన్నాను.

"విలన్ యిస్తే చేస్తారా?" అన్నాడు.

"చెయ్యన"న్నాను.

మేకప్ మేన్, ఫొటోగ్రాఫర్ రెడీగా వున్నారు. డైరెక్టర్‌గారు ఏవో సంకేతాల్లా చెప్పారు. మేకప్‌మేన్ మా తలకాయలు ఆయన చేతుల్లోకి తీసుకొని, మా తలకాయల్ని మార్చేశాడు. అంతా రెడీ అయ్యాం. సన్నివేశం, పాత్ర వగైరా చెప్పి యాక్షన్ చూపించమన్నారు. నా వంతు వచ్చింది. హీరోయిన్ తండ్రి పాత్ర అని చెప్పారు.

"హీరోయిన్ మోసపోయింది. బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని తెలిసింది మీకు. యాక్షన్ చూపించండి!"

చూపించాను. అలా మూడు సార్లు చేయించి స్నాప్ లాగారు.

"హీరోయిన్‌కు మోసం చేసినవాడు ఊరి జమిందారు కొడుకు. ఆ జమిందారుతో ఈ సంగతి ఎలా చెబుతారో చూపించండి!"

చేసి చూపించాను. మరోసారి ఫ్లాష్ వెలిగింది. ఇట్లా నవ్వమని, ఏడ్వమని రకరకాల ఫోటోలు తీశారు. ఆ తర్వాత వాయిస్ టెస్ట్ కూడా పూర్తయ్యింది.

అందులో ఒకాయన మేకప్ చూస్తే హీరో వేషంలాగుంది. అప్పుడే శతచిత్ర సుందరుడైనట్లు మా మీద పోజులేస్తున్నాడు. మాతో మాట్లాడ్డం కూడా అవసరం లేనట్లు చూస్తున్నాడు.

మమ్మల్నందర్నీ తర్వాతరోజు కూడా రమ్మన్నాడు డైరెక్టరు.

మర్నాడు ఉదయం హైదరాబాదులో నా పని చూసుకుని డైరెక్టర్ గారి దగ్గరకు వెళ్ళాం. నిన్నటి వాళ్ళంతా మా కన్నా ముందుగానే హాజరయ్యారు. మాలో కొంతమందిని అగ్రిమెంట్లు రాయాలన్నారు. వాళ్ళంతా బరబరా సంతకాలు పెట్టేశారు. ఈలోగా నేను ఆలోచనలో పడ్డాను.

అమీనా 'సిరి రా మోకాలు ఒడ్డటం' యేమిటి? అని నేను కూడా చివర్న సంతకం చేశాను.


షూటింగ్ అప్పుడు తప్పించి మిగతా అప్పుడు మా ఖర్చులు మేమే పెట్టుకోవాలి. డ్రెస్సుల ఖర్చులు కూడా ఎవరివి వాళ్ళే భరించాలి అన్నారు. ఏకగ్రీవంగా తలూపేశారు. తటపటాయిస్తున్న నావేపు ఆయన చూసేసరికి నేను కూడా తక్షణం తలూపేశాను.

"మళ్ళీ పిలుస్తాను. అప్పుడు రండి!" అన్నారు డైరెక్టరు.

మావాడు సినిమా కంపెనీ మెట్లు దిగుతూనే సినిమా స్టెప్‌లు వేయడం మొదలుపెట్టాడు. జనం అంతా చూసి ఆటోగ్రాఫ్‌ల కోసం చుట్టుముట్టి చంపుతారని భయపెట్టి, ఆటోలో కూరోబెట్టి బస్‌స్టాండుకు బయలుదేరి వచ్చాం. మేం వెళ్ళేసరికి 'నాన్‌స్టాప్' బస్సొకటి రెడీగా వుంది. తీరా ఎక్కాక అది 'నానాస్టాప్‌ల బస్సు'ని తెలిసింది. అది కాఫీహోటళ్ళు, ద్రాక్షతోటలు ఎక్కడ కనబడితే అక్కడ మొండికేస్తోంది. దానికోక్రమమొస్తే వెనక్కు నడిచినా నడుస్తుందని భయమేసి ప్రయాణీకులు దిగి బుద్ధిగా ద్రాక్షపళ్ళు కొని కూర్చుంటున్నారు. కండక్టర్కు, డ్రైవర్‌లకు ద్రాక్ష రెండేసి కిలోలేయిస్తే మొరాయించి కదలడం మానేసింది. చెరి మూడేసి కిలోలు యిచ్చాక సంతంపదలి ముందుకుకదిలింది. ఇక్కడ దరకు కిలోకు అర్ధరూపాయి తగ్గడమే కాదు, తూకంలో కిలోకు పావు కిలో తగ్గినందుకు అన్యధా భావించకూడదని మనవి. బస్సు గిరికి అడుగడుక్కీ ఆహారం బాధ అటుంచితే, ఇవతల మా స్నేహితుడికి తొందరగా వూరు చేరి ప్రపంచానికి ఈ సంగతి చెప్పాలని మహా 'యిది'గా వుంది. ఆ దురదతో కునుకు తీస్తున్న నన్ను గిరి చంపుతున్నాడు కూడా!

పది రోజుల తర్వాత మళ్ళీ పిలుపొస్తే వెళ్ళాం. డైరెక్టర్‌గారు నా చేత గుడ్డలు తీయించి కుట్టించారు. (వూడదీయించి కాదు సుమండీ!) అప్పుడు నన్ను సెపరేటుగా పిలిచి చెప్పారు నీది చాలా ముఖ్యమైన 'రోల్' అని. 'నిజానికి కథకు ప్రాణం మీరే!' రిహార్సల్స్ బాగా చేయాలన్నారు. ఫెయిర్ కూడా వుందన్నారు. గుండెలో రాయి పడ్డట్టయింది. అయినా 'అలాగేనండి!' అని నవ్వుతూ సమాధానంచెప్పాను. వెళ్ళేటప్పుడు మా స్క్రీన్ టెస్ట్ తాలూకు ఫోటోలు చూపించి, ఒకో కాపీ కూడా ఇచ్చి పంపించారాయన.

ఇంటికి బయల్దేరాక, బస్సులో మా స్నేహితుడు విన్నెవ్వో సినిమాయ కబుర్లు



చెబుతుంటే ... కోడతూ వెన్నెలండిలో ప్రకృతిని ఆనందిస్తూ ప్రయాణం బాగానే సాగించాం. దారిలో గడ్డివేట్లు కనబడ్డప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఇంటి దగ్గర మాకో ఆవుదూడ వుంది దానికి మా వూళ్ళో గడ్డి వింత ప్రయత్నించినా దొరకడం లేదు. కండక్టర్‌గారు ఎలాగూ ఆపుతారు కదా, గడ్డి కొనుక్కుపోదామని మహా 'యిద'య్యాను. ఆపలేదు సరికదా, నా లాంటి పెద్దమనిషెవరో నోరు తెరిచి అడగ్గా 'బుద్ధిగా కూర్చోండి. గడ్డికోసం ప్రాకులాడకండి!' అని సుతిమెత్తగా చెప్పారు. ఆ పెద్దమనిషి చింతించి తనజన్మలో నానా స్టాపులు బస్సు తప్పించి నాన్‌స్టాప్ బస్సు ఎక్కనని ఇకమీదట తీర్మానించుకున్నట్టు డిక్లేర్ చేశాడు.

మళ్ళీ పిలుపొస్తే యిద్దరం హైదరాబాద్ వెళ్ళొచ్చాం. ఈసారి ఉత్తరం మలేరియా జ్వరంతో మంచంలో పడ్డప్పుడు వచ్చింది. మా యిద్దరి పోర్షన్సు మొదటి షెడ్యూల్‌లో లేవుగనుక ఆరోగ్యం కుదుటపడ్డాక రెండో షెడ్యూల్‌కు ముందుగానే హాజరవుతానని వాగ్దానం యిస్తూ మా సుబ్బారాయుడి ద్వారా లెటర్ రాసి పంపాను.

మా మిత్రుడితో మాట్లాడ్డం విని "షెడ్యూల్" ఏమిటంటే జ్వరంలో కలవరింతలా గ! అంది మా ఆవిడ.

జ్వరం తగ్గి మంచం దిగాక చెప్పాను నా భార్యతో. ఇంతవరకీ సంగతి స్వంత భార్యతో చెప్పకపోవడం పొరబాటే అని ఒప్పుకుంటున్నాను కనుక క్షమించాలి.

"ఆ! ఏమిటి? నిజమా! వేషం

# వేషంకోసం

కోసమా!" అంది భార్యామణి.

"నిజం!" అన్నాను.

"మీకెవడండీ సినిమాలో వేషమిచ్చేవాడు!" అని గాలి తీసింది అంతే! పౌరుషం ముంచుకొచ్చి హైదరాబాద్‌నుంచి తెచ్చిన స్టిల్స్ చూపించాను.

ఇక మాట్లాడలేదు.

కాస్సేపటికి వంటింట్లోంచి సన్నాయి నొక్కులాంటివి వినబడ్డం కథ రాసుకొంటున్న వాడినల్లా ఆపి లోపలికిపోయి చూశాను. మతిపోయింది నాకు

"ఇందాకటి వరకు బాగానే వున్నావు కదే! ఇప్పుడేమైందనీ!"

సమాధానం లేదుగాని సన్నాయి స్వరం హెచ్చింది

"ఆపవే బాబూ! అసలే రోజు అమావాస్య ఎవరైనా వింటే నాక్కూడా ఎదురింటి సీతారాముడి లాగ పిచ్చెక్కి పెళ్ళాన్ని తంతున్నాడనుకుంటారు! నన్ను రక్షించి సంగతేమిటో చెప్పు!"

"నేను రక్షించాలా? బాగుందండీ వరస! తెరమీద తైతెక్కలాడే ఆడాళ్ళు ఒళ్ళంతా రుద్దుతూ పాటలు పాడకోడానికి. సిగ్గు, బిడియం వదిలేసి సినిమాల్లో చేరడానికి తయారయ్యారుగా! పదిమందిలో మిమ్మల్ని నా మొగుడని చెప్పుకోగల్నా! మీకు నిజంగా సినిమాల సరదా వుంటే అలాగే చేరండి! కాని అక్కడ సినిమా ఆడోళ్ళ వళ్ళు రుద్ది, అరికాళ్ళు ముద్దెట్టుకుని నవ్వుతూ తందనాలాడొద్దు. అంతేకాదు

వాటిలో నానా బూతు కూతలు పాడి నోరు కంపు చేసుకుని నా యింటో వచ్చి మంచినీళ్ళు కూడా తాగడానికి కూడా వీల్లేదు. మీరు కుక్క ముట్టిన కుండతో సమానం! అంతే!" అంటూ వార్ డిక్లేర్ చేసింది.

"నాది హీరో వేషం కాదు విలన్‌వేషం అంతకంటే కాదు! నాది ముసలివాడి వేషమే! ఆ ఫోటోలో కనబడ్డం లేదూ!" అన్నాను జావగారిపోతూ

"ఇప్పుడు ముసలివేషాలు, రేపు పడుచు వేషాలూనూ!"

"అదికాదే బాబూ! ఒకసారి ముసలి వేషాలు వేస్తే చచ్చినా తిరిగి పడుచువేషాలు రావని మా డైరెక్టర్ కూడా చెప్పాడు నీ కోసమైనా పడుచు వేషం వద్దన్నదీ!"

"మీ సన్నాయినా నొక్కులు చెప్పండి! నేను విన దలచుకోలేదు!"

మా యావిడ యిందుకు ఎన్ని కారణాలు చెప్పినా ఆవిడ భయమేమిటో నాకు తెలుసు! సినిమా వాళ్ళ నా శీలం చెడిపోతుందని! ముందుగానే చెప్పానుగా, నా యావిడకు నేను తులసి మొక్కలా వుండటం యిష్టం అని


"చూడవే మన సుబ్బారాయుడి పెళ్ళాం. వాళ్ళ ఆయన సినిమాలో చేరుతున్నాడని తెల్సిందగ్గర్నుంచి నవకాయ పిండివంటలు చేసి తినిపిస్తోందే!"

"నా కదంతా అనవసరం!"

"నీవు నాకు పెళ్ళానివై రాలేదే! నాకు కళ్ళెంలాగ వచ్చేవ్!"

"మీ రేమనుకున్నా సరే! మీరు షూటింగులకెళ్ళొచ్చాక నన్ను తాకడానికి కూడా వీల్లేదు!"

"ఇదిగో జాగ్రత్త! మొగుణ్ణి తాకనీయనంటున్నావు! తాకకూడదు తాకకూడదు అని పదిసార్లు అన్నావంటే అస్పృశ్యతా నేరం క్రింద కేసు పెట్టేయగల్ను" అన్నానే గాని హోమ్‌డిపార్ట్‌మెంటు కున్నంత పవరు ఎవరికీలేదని విన్నాను "నాకు వళ్ళు మండుతూనే వుంది. మండుతున్న వళ్ళు హోమ్‌డిపార్ట్‌మెంటు వాళ్ళు చల్లార్చరు! మనం మండి మండి ఆరి చల్లారాల్సిందే ఇలాటి కేసులు నాకెన్నో తెలుసు. 'పెయిర్' వుండదనగానే నా గుండెల్లో రాయి పడ్డ



తిండుకే అయిదు నిమిషాలపాటు కోర్టులో ప్లీడరు వేషం లాంటి దేదో యిస్తాడను కుంటే ఇలాంటి 'రోల్' యిచ్చి చంపాడా డైరెక్టరు పెద్దమనిషి" అని తిట్టుకుని "సరే పెళ్ళాంతో ఈ గొడవ లెందుకు. సినిమా రోలే మానేస్తే సరి!" అను కున్నాను.

సమయానికి ఈ గొడవనుంచి తప్పించు కోడానికి అక్కడ నుంచి లేచివెళ్ళిపోయాను.

సాయంకాలం యింటికి తిరిగొచ్చేసరికి, వేసు దిగిన పరుపు మీద నా భార్య, ప్రక్కన కుర్చీలో ఇంజక్షన్ చేస్తున్న డాక్టరు ఏం జరిగిందని అడగ్గా "గుండెదడ" అన్నారు. పున్నమినాడు పొంగే సముద్రంలా నన్ను చూశాక మరీ ఎక్కువైంది.

డాక్టర్ వెళిపోయాక, ప్రక్కనకూర్చుని బతిమాలుతున్న ధోరణిలో "నీ కోసం సినిమా వేషం మానేస్తానే!" అన్నాను.

"నిజంగానా!" అంది.

"ఆ! నిజంగానే! కాని అగ్రిమెంటు మీద సంతకం చేశాను. విగ్గొడితే సినిమా వాళ్ళు నన్ను కోర్టుకీడ్చి గోల్చాడగొడ్తారు? ఎలా?" అని ఏడుపు ముఖం పెట్టాను.

ఆమె మాటాడలేదు.

మళ్ళీ మామూలే రాత్రి నిద్రలో పులిక్కిపడి లేచి చూశాను. మళ్ళీ ఆమెకు గుండెదడ వచ్చేసింది. నా కేమీ తోచకుండా ంది. మా మిత్రుడు నారాయణమూర్తి ంటాడు 'నేనం చేతు చదునా"


26-10-'79

దీపావళి సంచిక

పోటీ కథలతో


# వేషంకోసం

అని. అది జ్ఞాపకం వచ్చింది ఈ గుండెదడ రోజుకొకసారు నుంచి మూడు నాలుగు సార్లకు పెరిగింది ఆమె మంచమెక్కడంతో పిల్లలు చిన్నవాళ్ళు కావడం వల్ల నేనే వంటింట్లో ప్రవేశించి, సినిమా పాత్రల సంగతలా వుంచి, వంట పాత్రలు తీసుకో వాల్సి వచ్చింది ప్రాణానికి సుఖం లేకుండా పోయింది. సినిమా ధ్యాసే పోయింది. ఇటు పెళ్ళాం అటు డైరెక్టరు కలలో కనబడు తున్నారు. అటు వెళ్తే ఈమెకు గుండె దడ! ఏమైపోతుందోనని భయం అటు వెళ్ళక పోతే కోర్టు! బుర్ర వేడెక్కిపోయి, బన్ను వాళ్ళు తెల్లారి సెల్యూ కొట్టినట్టుగా తెల్లారి గోడకేసి నా బుర్రే బద్దలు కొట్టుకోవాలనుకున్న క్షణంలో సుబ్బా రాయుడు తలుపు కొట్టి పిలిచాడు. వెంటనే వంటింట్లో దాక్కుందామా అన్నంత సిగ్గే

సింది నాకు. ఇప్పుడు తనకేం చెప్పాలి? మరో క్షణం ఆగితే మళ్ళీ తలుపుల దబదబా కొడ్తాడని భయమేసి ముఖానికి కాస్త చిరునవ్వు పులుముకొని బయటికొచ్చాను చిచితం! సుబ్బారాయుడి తోటి ద్ క్యాండిల్ ముఖం మాడిపోయి వుంది. పక్కగదిలో కుర్చీ వేసుకు కూర్చుని "ఏమిటి సంగతులు?" అన్నాను మామూలుగా.

ఏమి చెబుతాడోనని భయంతో గుండెదడ వచ్చేస్తుందిప్పుడు సమయానికి నాకైనా వుపయోగమని మా బాబుని పిల్చి "గోపి ప్రసాద్ డాక్టర్‌ను రమ్మన్నానని చెప్పరా!" అని చెప్పాను!

"దేనికైనా అదృష్టం వుండాలి సుమా!" డైలాగు బయటికి వదిలాడు. మనవాడి కేమైనా హీరో వేషం వచ్చిందేమోనని అనుమానం వేసింది డైలాగు విన్నాక.

ప్రేము ప్రకారం నేను రాలేదు నన్ను తీసేసి వుంటారని ఊహించాను. ఆ మాట తొందరగా చెప్పడే! వెధవ సస్పెన్స్!

"హీరోయిన్ వేషానికి వచ్చింది కదా 'గీత!' ఆమె మా అదృష్టం గీతనే తిరిపి సిందిరా!" అన్నాడు ఆవేశంగా

నా సంగతి చెప్పకుండా ఏమిటో చెబు తున్నాడు! అయినా ఇంటరెస్టింగ్‌గానే వుంది.

'ఏం జరిగింది?" నాలో కుతూహలం ఎక్కువైంది


"ఆర్గురు పిల్లల తల్లట ఆమె. మొగు డుకి చెప్పకుండా సినిమాల్లో చేరడానికి వచ్చేసింది! డైరెక్టర్ గారితో తనకు పెళ్ళి కాలేదని చాలా నమ్మకంగా చెప్పిందట!"

"ఆ తర్వాతేమైంది?"

"ఆ తర్వాత యేముంది. షూటింగ్ మొదలయ్యాక పది రోజులకు ఎలా తెలుసు కున్నాడో ఆ గీత మొగుడొచ్చి జుట్టు పట్టి నాలుగు తన్ని బస్‌స్టాండుకు లాక్కెళ్ళాడట! వాడి కమగప్పి పిల్లద్దరినీ సాగనంపడానికి కూడా వెళ్ళిన హీరోతో కలిపి ఎటో కనబడకుండా మాయమయ్యిందట!"

"ఆ!!" ఆశ్చర్యపోయాను.


"ఆమె మీద విపరీతంగా ఆశలు పెంచుకున్న విలన్ పాత్రధారి ఆమెమీద బెంగపడి మంచ మెక్కేశాడు. చచ్చేటట్టు వున్నాడు. డైరెక్టర్‌కు మతిపోయి తల కొట్టు కుంటున్నాడు."




**1980 సినీ డైరీ**

ఇందులో నటీ నటుల, దర్శకుల, రచయితల, సినీ నిర్మాణ సంస్థల తాజా అడ్రసులు, ఫోను నంబర్సు కలవు. కావలసిన వారు ఈ క్రింది అడ్రసుకు 2రూ.ల మనియార్డరు చెయండి. వి. పి. లేదు.

**వై. కె. మూర్తి**
దాసరివారి వీధి, విజయవాడ - 2.





# వేషంకోసం

"ఆడాళ్లను పాతవాళ్లను పెట్టుకుంటే ఈ బాధ వుండేది కాదు గదూ!" అన్నాను.

"నిజమే! హీరో, ఆమె తనకు తెలుసు! ఆమెను పెట్టుకుంటే కొంత పెట్టుబడి పెడ్తానన్నాడట. అందుచేత ఆయన ఒప్పేసుకున్నాడు."

"ఇప్పుడేమైంది?"

"ఇంకా ఏం కాలేదంటావ్! డైరెక్టరు నెత్తీనోరు కొట్టుకుని చెట్టుకు పుట్టకు చెప్పుకుని ఏడుస్తుంటే!" ఇక నాకు ధైర్యం వచ్చింది.

"మన గతి యింతేనంటావా?" అన్నాను

మా వాడికి చెడ్డ రోషం వచ్చింది.

"ఛ! మన సినిమా రిలీజుకు అంతా ఎదురు చూస్తుంటే యిప్పుడు మన పరువేంగావాలి? అవ పురెడ్డిపల్లి అడవిలో చెట్టూ, పిట్టా నవ్వదూ!"

"అలాకాదు! ఒక పని చేద్దాం!" అన్నాడు మళ్లీ తనే!

"ఊ చెప్పు!"

"నీకు సెలక్షన్ గ్రేడ్, ఏజన్సీ అరియర్సు రావాలన్నావ్ గదూ!"

"అది దేవుడు చెప్పాలి!"

"అలా కాదు! అవి ఏమాత్రం వస్తాయి? చెలమీదే గదూ!"

"ఆ!"

"అయితే మనవాళ్ళింకా వున్నారు. అందరం తలా పదివేలు వేసుకుని ఒకటిన్నరతో బ్లాక్ అండ్ వైట్ తీద్దాం! గవర్నమెంటు ఒకలక్ష సబ్సిడీ ఎలాగూ యిస్తుంది కద!"

నాబుర్ర తిరిగింది. మా మిత్రాయుడి బుర్ర పాలిపోయింది. "రేపు తీరిగ్గా ఆలోచిద్దాం!" అని లేచాను. మా యావిడకీ సంగతి చెప్పాక గుండెదడ మళ్లీ రాలేదు.

ఇది జరిగిన మూడ్రోజులకు సుబ్బారాయుడింటికి వెళ్లాను. మిత్రాయుడు మంచమెక్కి [illegible] వున్నాడు. [illegible] పలుకుతున్నాడు. నేను వచ్చి లేపగా కళ్లు తెరిచి "గురూ! నీ చందా ఎంత? సినిమా తీస్తున్నాం!" అన్నాడు ఆఫీసు నుంచి అరియర్సు అందినాయని చెప్పి వచ్చేశాను. ఆ సాయంత్రానికి మూడు డిగ్రీల జ్వరం వచ్చినట్లు తెలిసింది.